DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 17-02-2026

18న హైదరాబాద్ లో పెన్షనర్ల మహాధర్నాను

# జయప్రదం చేయండి

- పెండింగ్ డీఏలు, పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బందు వెంకటేశ్వరరావు పిలుపు




8

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో అశ్వాపురం, ఫిబ్రవరి 16 (డిడి9 వార్త



# సామాన్యుడి జేబుకు బెల్టు చిల్లు

మండలంలో మద్యం విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. 'బెల్టు' ఆగడం లేదు.. దందా తగ్గడం లేదు. నిబంధనలను తుంగలో తొక్కి కొందరు మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి పల్లెల్లో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. పల్లె, మండల కేంద్రం అనే తేడా లేకుండా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తూ మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారు.



## అశ్వాపురంలో 'బెల్టు' జోరు.. మద్యం దందా షురూ

- లైసెన్స్ డ్ షాపుల నుంచే అక్రమ సరఫరా
- ఎంఆర్ పీ మర్చిపోయిన వ్యాపారులు
- బాటిల్ పై రూ. 30 నుంచి 50 అదనపు వసూలు
- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం.. కిరాణా కొట్టుల్లోనూ విక్రయాలు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ?
- తూతూమంత్రంగా దాడులు

2



## బయటి కమ్మరులు...

# బతుకు కష్టాలు...!!

- మహారాష్ట్ర నుంచి ములుగు ఏజెన్సీకి వలస
- బస్టాండ్లోనే కొలిమి పెట్టుకుని జీవనం
- రెక్కాడితేనే డొక్క నిండే బతుకులు
- పిల్లా–పాప, మహిళ–మగ తేడా లేకుండా కష్టపాటు
- గొడ్డళ్లు, కత్తులు, కొడవళ్లు తయారు చేస్తున్న వలస కమ్మరులు
- ఎండ, వాన, చలి మధ్యనే పని
- రాత్రిళ్లు బస్టాండ్లోనే నిద్ర

10

# విధి వంచించిన వేళ..

## సాయం కోసం ఎదురుచూపు!

- అగ్నిప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన యువకుడు
- తల్లికి అనారోగ్యం.. ప్లాస్టిక్ సర్జరీకి లేని ఆర్థిక స్తోమత
- దాతలు ఆదుకోవాలని చేతులెత్తి మొక్కుతున్న 'అశోక్' కుటుంబం

9



# గొందిగూడెం అభివృద్ధికి

## గ్రామసభలో గ్రీన్ సిగ్నల్



10

- సంక్షేమ పథకాలు, మౌలిక వసతులపై ప్రజా ప్రతినిధుల చర్చ
- సమస్యల పరిష్కారానికి సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి హామీ





# సామాన్యుడి జేబుకు బెల్టు చిల్లు

మండలంలో మద్యం విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. 'బెల్టు' ఆగడం లేదు.. దందా తగ్గడం లేదు. నిబంధనలను తుంగలో తొక్కి కొందరు మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి పల్లెల్లో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. పల్లె, మండల కేంద్రం అనే తేడా లేకుండా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తూ మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నాయి.



## అశ్వాపురంలో 'బెల్టు' జోరు.. మద్యం దందా షురూ

- లైసెన్స్ డ్ షాపుల నుంచే అక్రమ సరఫరా
- ఎంఆర్ పీ మర్చిపోయిన వ్యాపారులు
- బాటిల్ పై రూ. 30 నుంచి 50 అదనపు వసూలు
- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం.. కిరాణా కొట్టుల్లోనూ విక్రయాలు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ?
- తూతూమంత్రంగా దాడులు

### నిబంధనలు గాలికి.. సిండికేట్ రాజ్యమే

మండలంలోని ప్రధాన గ్రామాల్లో ఎక్కడికక్కడే బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. మద్యం దుకాణాల నిర్వాహకులు సిండికేట్ గా మారి, ఒక్కో బాటిల్ పై రూ. 5 నుంచి రూ. 10 అదనంగా తీసుకుంటూ బెల్టు షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చేరేసరికి వీటి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సాధారణ ధర కంటే రూ. 20 నుంచి రూ. 30 అదనంగా వసూలు చేస్తుండగా, డిమాండ్ ను బట్టి కొన్ని చోట్ల రూ. 50 వరకు అదనపు బాదుడు తప్పడం లేదు.

### వైన్ షాపు నుంచే నేరుగా 'బెల్టు'కు సరుకు..

మండలంలో మొత్తం మూడు మద్యం దుకాణాలు ఉండగా, అందులో ఒక దుకాణం పూర్తిగా బెల్టు షాపులకే అంకితమైందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కిరాణా షాపులు, చిన్న బడ్డీ కొట్టుల్లోనూ మద్యం బాటిళ్లు లభిస్తున్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ద్విచక్ర వాహనాలపై యథేచ్ఛగా మద్యం సీసాలను తరలిస్తూ గ్రామాల్లో అక్రమ విక్రయాలు సాగిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఏకంగా రెండు మూడు బెల్టు షాపులు పోటాపోటీగా నడుస్తున్నాయి.

### క్వార్టర్ కు పది.. ఫుల్ కు నలభై!

ప్రింటెడ్ ధర (MRP)తో సంబంధం లేకుండా నిర్వాహకులు ఇష్టారాజ్యంగా రేట్లు పెంచేశారు. క్వార్టర్ బాటిల్ పై రూ. 10, ఫుల్ బాటిల్ పై రూ. 40 వరకు అదనంగా వసూలు చేస్తూ సామాన్యులను దోచుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఏ సమయంలోనైనా మద్యం అందుబాటులో ఉంచుతూ అక్రమ సంపాదనకు అడ్డదారులు వెతుకుతున్నారు.

### పట్టించుకోని అధికారులు..

ఈ అక్రమ దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఎప్పుడైనా దాడులు నిర్వహించినా, అవి కేవలం 'తూతూమంత్రం'గానే సాగుతున్నాయని, కేవలం రికార్డుల కోసమే దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అశ్వాపురం మండలంలో సాగుతున్న ఈ బెల్టు దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ములుగు మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా ఎన్నికైన చింతనిప్పల చంద్రకళ బిక్షపతి సన్మాన కార్యక్రమంలో మంత్రి సీతక్క

- **కౌన్సిలర్లను శాలువాతో సత్కరించి మంత్రి సీతక్క**
- **కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు**
- **పార్టీ ప్రయోజనాల దృష్ట్యా మున్సిపల్ చైర్ పర్సన్ గా చింత నిప్పల చంద్రకళ బిక్షపతిని ఎన్నుకున్నాము**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు టౌన్ పార్టీ అధ్యక్షుడైన చింత నిప్పుల బిక్షపతికి అవకాశం ఇచ్చామనీ సీతక్క తెలిపారు. గతంలో అయన మీద ఎన్ని ఒత్తిడిలు వచ్చిన పార్టీ మారలేదు. మనిషిలో చిత్తశుద్ధి ఉందనీ కమిట్మెంట్ తో పని చేశాడు. పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకు అవకాశం ఇచ్చాము. ములుగు మున్సిపాలిటీ సమస్యల మీద పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి బిక్షపతి ములుగు జిల్లా మాజీ అధ్యక్షులు నల్లెల కుమార్ అన్నలాంటివారు ఆయన కుమారుడునల్లెల భరత్ కు ఇంకా చాలా వయసు ఉంది. మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు.

మనల్ని ఓడగొట్టేందుకు రియల్ ఎస్టేట్ మాఫియా పనిచేసిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కోట్లు కుమ్మరించినా ప్రజలు మనకే పట్టం కట్టారు. అన్ని ఆలోచించే నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. పార్టీ ప్రయోజనాల దృష్టి అని బిక్షపతికి అవకాశం ఇచ్చాము. నాకు ఒక రెక్కువ ఒకరు తక్కువ కాదనీ అన్నారు. అందరూ నాకు సమానమే అన్ని ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే విజయం మనదేనని సీతక్క అన్నారు.

# సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు

- **బంజారా సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు.సర్పంచ్ ఆంగోతు రవి నాయక్.**



**డిడి9వార్త / పెద్దపల్లి ఫిబ్రవరి 17:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం లో సద్గురు శ్రీ సంపత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్ జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పోలీస్ అధికారి డిసిపి రామ్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ హిందు ధర్మానికి, బంజారా సమాజ అభివృద్ధి కోసం జన్మించిన మహానుభావుడు, బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ అని ఆయన చిత్రపటానికి పూలమాలలు పెట్టి నివాళులు అర్పించారు. సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడుస్తూ భక్తిని ప్రదర్శించారు. అలాగే సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమే కాక, వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు. బంజారా సమాజానికి ఆయన చేసిన సేవ దేవునితో సమానం. ఆయన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన మహనీయుడు అని తెలిపారు. అనంతరం అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను మనందరం ఆదర్శంగా తీసుకోవడం, ఆయన బోధనలను మన జీవితంలో అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆయన చూపిన మార్గాన్ని మనం పాటిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. అనంతరం మహిళలు వారి సాంప్రదాయాలకు అనుగుణంగా పాటలు పాడుతూ నృత్య ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, ఎంపీడీవో గాంభీరావుపేట తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, గిద్ద వార్ సడెంక శ్రీమాన్, బామ్లూ నాయక్ తండ సర్పంచ్ బాదావత్ అంజి నాయక్,ఆంగోత్ సూరి నాయక్, తౌరియా నాయక్, శ్రీనివాస్, లాల్ నాయక్, మోతిలాల్ నాయక్,భూక్యా శంకర్ నాయక్, ఇస్లావత్ రాజు నాయక్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, సురేష్ నాయక్ , వినోద్ నాయక్ , రాజేష్నాయక్ , శంకర్ నాయక్ , కార్తీక్ నాయక్ , నరేష్ నాయక్ , పవన్ నాయక్ , అనిల్ నాయక్, వాగు నాయక్ , రమేష్ నాయక్,టీటీఎస్ అంతర్గాం, బ్రాహ్మణపల్లి లంబాడీ తండా బంజారా యూత్, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబద్ధతకే పట్టం కట్టిన మంత్రి సీతక్క

- **మంత్రి సీతక్క ఆశీస్సులతో ములుగు మున్సిపల్ చైర్మన్ గా చంద్రకళ**
- **మున్సిపాలిటీ వైస్ చైర్మన్గా రియాజ్ మీర్జా సతీమణి**
- **సీనియారిటీకి లభించిన అరుదైన గౌరవం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో మంత్రి సీతక్క ఎట్టకేలకు చైర్మన్గా చింత నిప్పుల చంద్రకళ బిక్షపతినే నియమించారు. గత 30 సంవత్సరాలుగా చింత నిప్పుల బిక్షపతి సీతక్కకు ప్రధాన అనుచరుడుగా ఉంటూ, క్రమశిక్షణకు, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచాడు. అక్కకు ఎదురు చెప్పకుండా ఆమె ఏ పదవి ఇస్తే ఆ పదవికి న్యాయం చేస్తూ ఎంతో నిబద్ధతగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించాడు. ఆయన చేసిన సేవలకి ఈరోజు ములుగు చైర్మన్ పదవి గుర్తింపుగా లభించింది అని పలువురు పేర్కొంటున్నారు. ములుగు చైర్మన్ పదవికి చాలామంది ఆశావాహులు పోటీలో ఉన్నప్పటికీ, మంత్రి సీతక్క సీనియార్టీకి అనుభవానికి పెద్దపీట వేయడం జరిగింది. ఆమె బాటంగా సమావేశంలోనే ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ఎవరు బాధపడాల్సిన అవసరం లేదు వారికి కూడా అవకాశాలు కల్పిస్తామని పేర్కొనడం జరిగింది. గత కొన్ని నీళ్లు గా సీతక్క వెంట నడిచిన బిక్షపతి సేవలకు గుర్తింపుగా ఆయన సతీమణికి మున్సిపల్ చైర్మన్ పదవి కట్టబెట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన బిక్షపతి ములుగు పట్టణ ప్రజలతో పాటు జిల్లాలోని పలువురితో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. అజాతశత్రువుగా ఉన్న చింతన బిక్షపతి కి చైర్మన్ పదవి దక్కడం ఆయన పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా చెప్పవచ్చు. ములుగు మున్సిపల్ చైర్మన్ గా బిక్షపతి సతీమణి చింత నిప్పుల చంద్రకళ నియామకం కావడం ఆమె రాజకీయ జీవితంలో ఒక మంచి పరిణామంగా పేర్కొనవచ్చు.





# జర్నలిస్ట్ రాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బాదం ప్రవీణ్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ మునిగాల రాజు గౌడ్ తల్లి మల్లమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ సోమవారం వెంకటాపూర్ గ్రామానికి చేరుకొని మల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్ట్ రాజ గౌడును కలిసి పరామర్శించడంతోపాటు మల్లమ్మ మృతికి గల కారణాలను బాదం ప్రవీణ్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో బాదం ప్రవీణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తడుక సుమన్ గౌడ్, సురేష్ గౌడ్, ఉన్నారు.



# ములుగు మున్సిపల్ చైర్మన్ గా చింత నిప్పుల చంద్రకళ

- **వైస్ చైర్మన్ గా ఆసియా షహీన్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్ర కళ, వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఎన్నిక. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నిక నిర్వహించిన అధీకృత అధికారి ములుగు పురపాలక సంఘం మరియు రాజస్వ మండల అధికారి ఎన్. వెంకటేష్. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు 20 మంది కౌన్సిలర్ లతో ఆర్డీవో వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. 06 వ వార్డు కౌన్సిలర్ ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్ర కళ, 14 వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్ అఫిషియో మెంబర్ మరియు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ పర్యవేక్షించారు.





# అయ్యో మల్లమ్మ...

- పెన్షన్ కు నోచుకోని ధీనురాలు
- పడి పోయిన నడుముతో
- నడవలేని స్థితిలో
- పనిచేయలేక పస్తులు ఉంటున్న వైనం
- పెన్షన్ పెన్షన్ ఇచ్చి ఆదుకోండి దివ్యాంగురాలు మల్లమ్మ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో మల్లమ్మ అనే మహిళ పనులు చేసుకోలేని పరిస్థితిలో నిస్సహాయంగా ఉంది. నడుము పూర్తిగా వంగిపోయి నడవలేక పని చేసుకోలేక దీన స్థితిలో ఉండడంతో కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. వికలాంగుల సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా వైద్యులు నిగరా కరించారని తెలిపారు. తన నడుము పూర్తిగా దెబ్బతిన్నని నడవలేని పరిస్థితి నెలకొందని పనులు సైతం చేసుకోలేని స్థితిలో ఉన్నానని ఆమె ఆవేదన చెందుతున్నారు. అర్హత లేని వారికి సైతం ఆసరా పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్న అధికారులు తనకు వికలాంగుల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఘనంగా సేవాలాల్ 287వ జయంతి వేడుకలు

- బంజారాల ఐక్యతకు సేవాలాల్ కృషి మరువలేనిది: వాంకుడోత్ కృష్ణానాయక్


**భద్రాచలం, ఫిబ్రవరి 16 డిడి9 వార్త**

గిరిజన ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలను భద్రాచలంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ వాంకుడోత్ కృష్ణ నాయక్ సతీమణి రజనీకుమారి ఇంటి ఆవరణలో భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలను ఐక్యం చేయడం కోసం ప్రతి తండాను వారి అభివృద్ధి కోసం వారు స్వతహాగా స్వయం కృషితో ఎదగాలని, తద్వారా అనే నినాదంతో ఆనాటి కాలంలో ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా బ్రిటిష్ కాలం లో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దాని కి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, సంఘ సంస్కర్త. ఆయనను బంజారాలు (లంబాడీలు) తమ ఇష్టదైవంగా పూజిస్తారు. ముఖ్యంగా మూఢనమ్మకాలను విడనాడాలని, పర్యావరణాన్ని ప్రేమించాలని మరియు మహిళలను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. సేవాలాల్ జయంతినీ రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు బన్సీలాల్ హెల్త్ డిపార్ట్మెంట్, భూక్యా రంగ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిప్పన్న సిద్ధులు, భూక్యా రంజిత్ నాయక్ , మదర్, హెచ్ఎం భాష , జూనియర్ కాలేజ్ లెక్చరర్ మాన్సింగ్, మోతిలాల్ స్కూల్ అసిస్టెంట్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్, లైబ్రరియన్ గరుడాచలం, హెచ్ఎం మదార్ నాయక్, భూక్యా మాన్ సింగ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ బిక్షపతి బంజారా నాయకులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం

- చైర్మన్ గా తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ గా నీల రాజమ్మ ఎన్నిక
- *మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ
- చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను గజ మాలతో సత్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ ఫిబ్రవరి 16 (డిడి 9 వార్త ) బ్యూరో**



నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొట్ట మొదటి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులతో పాటు మున్సిపాలిటీని అభివృద్ధి చేసే బాధ్యత కూడా పెరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మొదటిసారిగా జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడంతో ఘనపూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు అంబరాన్ని అంటాయి. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఘనపూర్ పట్టణ కేంద్రం మారుమోగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్యకర్తలు డ్యాన్స్ చేస్తుండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు వారిని ఉత్సాహ పరిచారు. చైర్మన్ గా ఎన్నికన 13వార్డు అభ్యర్థి తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ గా ఎన్నికైన నీల రాజమ్మ మరియు కౌన్సిలర్లను భారీ గజ మాలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సత్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారితోనే అభివృద్ధి సాధ్యం అని నమ్మి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మొదటిసారిగా జరిగిన ఎన్నికలలో అత్యధిక స్థానాలలో విజయం సాధించి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని వెల్లడించారు. ఈ పదవులతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధిపై మా బాధ్యత కూడా పెరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా ప్రతీ వార్డుకు 2కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అలాగే వార్డుకు 50ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేస్తానని తెలిపారు. నూతనంగా గెలిచిన కౌన్సిలర్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కౌన్సిలర్లు మీమీ వార్డులలో సమస్యలు గుర్తించాలని త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సాక్షిగా గురిజాల గోపి మౌన విప్లవం

- ప్రధానమంత్రి నిరంకుశ ధోరణి విడనాడాలి
- కాంగ్రెస్ నేతలపై సభ ఉల్లంఘన నోటీసులు రద్దు చేయాలి

**మణుగూరు, ఫిబ్రవరి 16, డిడి9 వార్త :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ నిర్ణయాలకు వ్యతిరేకంగా మణుగూరులో కాంగ్రెస్ పార్టీ శక్తివంతమైన నిరసనతో గళమెత్తింది. అంబేద్కర్ విగ్రహం ముందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గురజాల గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన మౌన ప్రదర్శన ఉద్రిక్త వాతావరణంలో జరిగింది. ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్యలకు ఇది ప్రారంభ హెచ్చరిక మాత్రమేనని గురజాల గోపి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీనియర్ నాయకురాలు రేణుక చౌదరి పై జారీ చేసిన సభా ఉల్లంఘన నోటీసులను వెంటనే రద్దు చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలను ప్రజలు సహించరని హెచ్చరించారు. నిరంకుశ ధోరణిని కొనసాగిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని మండిపడ్డారు. ప్రజల హక్కుల కోసం రాజీ లేకుండా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, ఎండి షబానా,కోరి శ్యామల దేరంగుల సుజాత, రెడ్డీబోయిన రేణుక, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి, లక్కీశెట్టి హేమలత, సీనియర్ నాయకులు ఎండీ షేరిఫ్, పింగళి మాధవ రెడ్డి, వెంకటచారి, యువజన నాయకులు పార్టీ కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# పీఎస్ హెచ్ఎంఏ డైరీ ఆవిష్కరించిన మంత్రి

- ప్రాథమిక స్థాయిలో విద్యాభివృద్ధికి కృషి చేయాలి
- పాఠశాలల అభివృద్ధి హెచ్ఎంల పైన ఆధారపడి ఉంది
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి
- ప్రధాన కార్యదర్శి ఓదెల వేణుగోపాల్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా సోమవారం ములుగు పట్టణంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఓదెల వేణుగోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట స్వామి పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేసే సేవలు మరువలేనివని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రేవంత్ సర్కార్ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని ఆమె పేర్కొన్నారు. పాఠశాలలకు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ముందు ఉన్నదని సీతక్క తెలిపారు. కాగా పీఎస్ హెచ్ఎం అసోసియేషన్ నాయకులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. వీలైనంత త్వరలో పిఆర్సి, పెండింగ్ డీఏలు ఇవ్వాలని వారు కోరారు.



## జెడి మల్లంపల్లి లో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



జెడి మల్లంపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటామని టిఆర్ఎస్ పార్టీ మండలం పెల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలకు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని సర్పంచులకు మాజీ సర్పంచులకు మాజీ ఎంపీటీసీలకు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులకు ముఖ్య నాయకులకు కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఫిబ్రవరి 17వ తారీకు రోజున కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మన మండల కేంద్రంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుంది. కావున కార్యకర్తలందరూ ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా కోరుకుంటున్నాననీ తెలిపారు.

## వెన్నుపోటుదారులను వదిలేది లేదు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వెన్నుపోటు దారులను వదిలే ప్రసక్తి లేదని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. మున్సిపల్ ఎన్నికలో కౌన్సిలర్ అభ్యర్థుల ఓటమి కోసం కుట్ర చేసిన వారెవరో తనకు తెలుసునని వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి సీతక్క తెలిపారు. మిల్లుల యజమానులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు విపక్ష అభ్యర్థులకు పెట్టుబడులు పెట్టి వారి గెలుపుకు సహకరించి కుట్రలు పన్నారని ఆమె వివరించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడే కార్యకర్తలకు అవకాశం కల్పిస్తానని సీతక్క తెలిపారు.



## గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు ప్రారంభం..

**మణుగూరు. ఫిబ్రవరి 16 (డి డి 9వార్త)**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామపంచాయతీ లకు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు అందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగా సోమవారం నుండి అయిదు రోజుల పాటు అనగా ది.16 02 2026 నుండి 20 02 2026 వరకు మణుగూరు మండలం లోని అన్ని గ్రామపంచాయతీ ల పరిధిలోని వార్డు సభ్యులకు మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం పంచాయతీ లోగల రైతు వేదిక వద్ద శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రంలో ఇటువంటి శిక్షణ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ శిక్షణ తరగతులలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు వారియొక్క విధులు, మరియు నిధుల వినియోగం పై అవగాహన కల్పిస్తారు.పంచాయతీ నిధుల సమీకరణ,అభివృద్ధి పనుల పర్యవేక్షణ, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ లకు చెందిన వార్డు సభ్యులతో పాటు అధికారులు మరియు సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల నిరీక్షణకు "మహా"ఫలం!!

- ప్రమాణ స్వీకార వేళ భావోద్వేగానికి లోనైనా మహంకాళి స్వామి
- క్షేత్రస్థాయి కార్యకర్తకు అగ్రస్థానం – కాంగ్రెస్‌లో నిబద్ధతకు నిదర్శనం
- 'ఒకే జెండా – ఒకే సిద్ధాంతం'కు విజయ ముద్ర
- రామగుండం రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే ఘట్టం

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 16 (డిడి9 వార్త):**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయ చరిత్రలో సోమవారం ఒక విశిష్ట ఘట్టం నమోదైంది. దాదాపు మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీతో అచంచలంగా కొనసాగిన మహంకాళి స్వామి, అనేక ఒడిదుడుకులు మరియు రాజకీయ సవాళ్లను తట్టుకొని చివరకు మేయర్ పీఠాన్ని అధిరోహించారు. ఇది కేవలం ఒక పదవి సాధన మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయి కార్యకర్తగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన నాయకుడికి లభించిన అత్యున్నత గౌరవంగా రాజకీయ వర్గాలు అభివర్ణిస్తున్నాయి. “ఒకే జెండా-ఒకే సిద్ధాంతం” అనే నినాదాన్ని ఆచరణలో పెట్టుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకుడిగా మహంకాళి స్వామికి రామగుండంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ఆయన, ప్రజల మధ్యే ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా పేరుపొందారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి నగర ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన ఈ ప్రయాణం, ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. మేయర్‌గా ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా నగరమంతా పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు ఆవరణలో ఈ ఘట్టాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహంకాళి స్వామి తన గురువు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాదాలకు ప్రణామం చేయడం సభను భావోద్వేగంతో నింపింది. ఆ క్షణంలో ఆయన కంటతడి పెట్టడం అక్కడ ఉన్న వారందరినీ కదిలించింది. ఈ పరిణామంలో ప్రజాభిప్రాయం కూడా కీలకంగా నిలిచింది. కార్పొరేటర్‌గా పనిచేసిన కాలంలో మహంకాళి స్వామి ప్రజలతో కలిసిమెలిసి, వారి సమస్యలను తనవిగా భావిస్తూ పనిచేశారని స్థానికులు చెబుతున్నారు. అందుకే మేయర్ పదవి ఆయనకే రావాలన్న ఆకాంక్ష ప్రజల మధ్య ముందునుంచే బలంగా వ్యక్తమైంది. ప్రజల కోరిక, పార్టీ నిర్ణయం ఒకే దిశలో కలవడంతో ఈ పదవి మరింత అర్థవంతంగా మారిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. రాజకీయంగా మహంకాళి స్వామి ఎదుగుదలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ పట్ల నిబద్ధత, నాయకత్వంపై విశ్వాసం ఉంటే గుర్తింపు తప్పదని ఈ పరిణామం మరోసారి రుజువు చేసిందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విజయం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, క్షేత్రస్థాయి కార్యకర్తలకు ఒక బలమైన ప్రేరణగా నిలుస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజ్ ఠాకూర్ నాయకత్వంలో, మహంకాళి స్వామి మేయర్‌గా రామగుండం అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

# పార్టీలకతీతంగా పట్టణ అభివృద్ధియే లక్ష్యం

- మున్సిపల్ ఛైర్మన్ నూగిల్ల మల్లయ్య
- పెద్దపల్లి మున్సిపాలిటీకి కొత్త నాయకత్వం
- ఛైర్మన్‌గా నూగిల్ల మల్లయ్య, వైస్ ఛైర్‌పర్సన్‌గా ముస్కాన్ నాజ్ ఏకగ్రీవ ఎన్నిక

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 16 (డిడి9 వార్త):**



పెద్దపల్లి మున్సిపల్ ఛైర్మన్‌గా 21వ వార్డు కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య, వైస్ ఛైర్‌పర్సన్‌గా 36వ వార్డు కౌన్సిలర్ ముస్కాన్ నాజ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికై అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి, పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో ఇతర నామినేషన్లు లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించి, నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ..., ఈ పదవిని అధికారంగా కాకుండా ప్రజలు, పార్టీ తనపై ఉంచిన గురుతర బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, అలాగే తన రాజకీయ గురువు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఆశీస్సులతోనే ఈ అవకాశం దక్కిందని కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, ఆ తర్వాత పార్టీలకతీతంగా అందరం కలిసి పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి పనిచేయడమే లక్ష్యమని మల్లయ్య స్పష్టం చేశారు. పట్టణ సుందరీకరణతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కౌన్సిల్ సభ్యులతో కలిసి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర పార్టీల కౌన్సిలర్లు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని నూతన ఛైర్మన్, వైస్ ఛైర్‌పర్సన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల మనిషికి పట్టాభిషేకం!!

- ప్రజా సేవకుడిగా సాగి సంతోష్ కుమార్ ప్రస్థానం
- 49వ డివిజన్ కార్పొరేటర్‌గా ప్రమాణ స్వీకారం
- పద్మావతి కాలనీ నమ్మకమే నా ఊపిరి
- అభివృద్ధే ధ్యేయం..ప్రజా క్షేత్రంలోనే పయనం

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 16 (డిడి9 వార్త):**

రామగుండం నగరంలోని 49వ డివిజన్ రాజకీయ ముఖచిత్రంపై సాగి సంతోష్ కుమార్ ఒక నూతన అధ్యాయాన్ని లిఖించారు. ప్రజా సేవయే పరమావధిగా సాగుతున్న ఆయన ప్రస్థానంలో నేడు కార్పొరేటర్‌గా ప్రమాణ స్వీకారం చేయడం ఒక మైలురాయిగా నిలిచింది. పద్మావతి కాలనీ, బృందావన్ కాలనీ, మార్కండేయ కాలనీ వాసుల అచంచలమైన నమ్మకమే తన ఊపిరిగా భావిస్తున్న సంతోష్ కుమార్, ఈ విజయాన్ని ప్రజల విజయంగా అభివర్ణించారు. సామాన్య కార్యకర్త నుండి ప్రజా ప్రతినిధి స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణంలో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాలను పంచుకోవడమే ఆయన బలంగా మారింది. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ...... డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, మౌలిక సదుపాయాల కల్పనే తన ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. నాయకత్వం అంటే అధికారం కాదని, అది బాధ్యత అని చాటిచెప్తూ నిత్యం ప్రజా క్షేత్రంలోనే ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. డివిజన్ లోని ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, నాణ్యమైన రోడ్ల నిర్మాణమే ధ్యేయంగా



ముందుకు సాగుతానని ఆయన దృఢ నిశ్చయం వ్యక్తం చేశారు. ప్రజల ఆశీస్సులతో, అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ 49వ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్న ఆయన మాటలు స్థానిక ప్రజలలో కొత్త ఆశలను చిగురింపజేస్తున్నాయి.



# యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**మంథని ఫిబ్రవరి16 (డిడి 9 వార్త);**

యాదవ సంఘం మరియు యాదవ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ముత్తారం మండల కేంద్రంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ముత్తారం మండల అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్,మండల యువత అధ్యక్షులు చెల్కల యుగేందర్ యాదవ్,యాదవ సంఘం నాయకులు పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం ఐక్యత,సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణ లక్ష్యంగా సంఘం పనిచేస్తుందని,విద్య,ఉపాధి సేవా కార్యక్రమాల్లో పురోగతికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు మారేడుగొండ రాజన్న,బక్కతట్ల కుమార్,మండల ప్రధాన కార్యదర్శి,కేషనపల్లి ఉపసర్పంచ్ సింగనవేన సదయ్య,యాదవ సంఘం నాయకులు బక్కతట్ల కుమార్,నూనేటి కృష్ణ,తాత పోచమల్లు,రవి కుమార్,మారేడుగొండ సమ్మయ్య,టి. తిరుపతి,పెద్ద రాజమల్లు,కిరణ్,రాజశేఖర్,దేవేందర్ లు పాల్గొని విజయవంతం చేశారు





# మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా ముసుకుల సయేందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**మంథని, ఫిబ్రవరి 16 (డిడి 9 వార్త):**

మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా ముసుకుల సయేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ల సమక్షంలో ఆర్డీఓ సురేష్, కమిషనర్ మనోహర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా నూతన చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నుకున్న కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, యువ నాయకుడు శ్రీను బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సహకారంతో రాబోయే రోజుల్లో మంథని పట్టణాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

మంథని పట్టణ ప్రజలు 13 కౌన్సిలర్ స్థానాల్లో 11 స్థానాలను కాంగ్రెస్ పార్టీకి గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని నూతన చైర్మన్ తెలిపారు.

# జనగామ మున్సిపల్ ఎన్నిక మంగళవారానికి వాయిదా

**జనగామ ఫిబ్రవరి 16 (డిడి 9 వార్త )**

**బ్యూరో**




జనగామ మున్సిపాలిటీ పరిధిలో 30 మంది సభ్యులు ఉన్న ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి 13, బిఆర్ఎస్ కు 13 మంది కౌన్సిలర్లు ఉన్నారు. నలుగురు ఇండిపెండెంట్ లుగా గెలిచారు. ఆ నలుగురు ఇండిపెండెంట్ లు ఈ ఎన్నికల్లో కీలకంగా మారారు. 5వ వార్డ్ కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్, 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండులు కాంగ్రెస్ గూటికి చేరగా, 8వ వార్డ్ కౌన్సిలర్ సందుపట్ల మంజుల, 23వ వార్డు కౌన్సిలర్ భూష పర్వతాలు బిఆర్ఎస్ తో ఉండిపోయారు.

భారీ బందోబస్తు నడుమ

సోమవారం క్యాంపు నుండి నేరుగా జనగామ మున్సిపాలిటీకి చేరుకున్న కౌన్సిలర్లు మొదట ప్రమాణ స్వీకారం చేపట్టిన అనంతరం వీడియో ప్రజెంటేషన్ సమక్షంలో అక్కడికి హాజరైన సభ్యులందరికీ సంతకాలు సేకరించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జనగామ ఆర్డీవో గోపీరామ్. అలాగే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థిగా కడకంచి బాలమణి పేరును 15వ వార్డు కౌన్సిలర్ పాండు సూచించగా, బిఆర్ఎస్ పార్టీ నుండి చైర్మన్ గా గోపగాని సుగుణాకర్ ను తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గుడిగంటి వెన్నెల ప్రతి పాయించారు. ఇరుపార్టీల నుండి కౌన్సిలర్లు వారి వారి చైర్మన్ అభ్యర్థులను బలపరచాల్సి ఉండగా చామల కిరణ్ కుమార్ ఎన్నికల అధికారితో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిందని, రేపటి వరకు చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలని కోరారు. దీంతో 15 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికల అధికారి పోడియం ఎదుట బైఠాయించి చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలని పట్టుబట్టారు. పూర్తి కోరమ్ ఉన్నందున ఎన్నికలు వాయిదా వేసే అవకాశం లేదని గోపి రామ్ పదేపదే చెబుతూ వచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే సభ్యులకు స్వేచ్ఛ కావాలని, అందువల్ల రేపటి వరకు వాయిదా వేయాలని కాంగ్రెస్ సభ్యులు పట్టుబట్టడంతో ఆందోళన వాతావరణం నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఈ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కాగా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహా ఆ పార్టీకి చెందిన 15 మంది కౌన్సిలర్ లు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి కాంగ్రెస్ పార్టీ పోలీస్ బలగాలను ఉపయోగించి ఎన్నికలను వాయిదా వేయించిందని. ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని, తప్పుడు కేసులు నమోదు చేసి వాస్తవాలను వక్రీకరిస్తున్నారని పల్లా ధ్వజమెత్తారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆ పార్టీ కౌన్సిలర్లతో సహా ఆందోళన చేపట్టారు. దీనిపై చామల మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లను బెదిరింపులకు గురి చేస్తున్నారని,ఇలాంటి సమయంలో ఎన్నికలు నిర్వహించడం సబబు కాదని తాము కోరడంతో రిటర్నింగ్ అధికారి వాయిదా వేసినట్లు చెప్పారు. ఇదిలా ఉంటే 15వ వార్డు సభ్యుడు మారబోయిన పాండు,5వ వార్డు సభ్యుడు మిద్దపాక భాస్కర్ల ను ఎమ్మెల్యే పల్లా బెదిరింపులకు దిగుతున్నారదని, వారికి ప్రాణహాని ఉందని మీడియా ఎదుట వారు వాపోయారు. కౌన్సిలర్లు ఆ తర్వాత తిరిగి క్యాంపుకు వెళ్లిపోయారు. ఆధ్యాంతం ఆసక్తిగా మారిన ఈ ఎన్నిక ఎట్టకేలకు వాయిదా పడింది. మంగళవారం అయిన సజావుగా ఈ ఎన్నిక జరుగుతుందా? అనేది ఇప్పుడు ఆసక్తి ఆసక్తిగా మారింది.

# యూనిట్ అధికారులు గిరిజనుల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

- **ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్**

**భద్రాచలం, ఫిబ్రవరి 16 ( డిడి9 వార్త )**



సుదూర మారుమూల గిరిజన గ్రామాల నుండి వివిధ సమస్యల గురించి గిరిజన దర్బార్ లో విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనులకు సంబంధిత యూనిట్ అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులు త్వరితగతిన గిరిజనుల సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుటకు రావడం జరిగిందన్నారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు, తమ గ్రామాలలో అంగన్వాడి పాఠశాల ఏర్పాటు కొరకు మరియు కిరాణా షాపులు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసారని పేర్కొన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి,విడతల వారీగా వారి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఏ పీ ఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, హెచ్ఎన్టిసి ఉదయ్ కుమార్, ఎల్ టి ఆర్ డిటి నాగేశ్వరరావు, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హెచ్డి శంకరాచార్యులు, హౌసింగ్ ఏఈ హేమంత్, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ,జేడీఎం హరికృష్ణ, ఇతర విభాగాల సిబ్బంది వెంకటేశ్వర్లు, జయరాజ్, మోహన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వాయిదా పడిన...

- **మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక రేపు నిర్వహణ**
- **ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో గోపిరామ్**

**జనగామ ఫిబ్రవరి 16(డిడి9) వార్త**

జనగామ మున్సిపాలిటీకి సంబంధించి... రేపటికి వాయిదా పడిన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రేపు మధ్యాహ్నం 12:30గంటలకు నిర్వహించడం జరుగుతుందని..ఇట్టి కార్యక్రమానికి వార్డు సభ్యులందరితో పాటు , నమోదు చేసుకున్న ఎక్స్ ఆఫీషియో సభ్యులు కూడా తప్పకుండా హాజరు కావాలని ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో గోపీరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు



# రామగుండం నగర పాలక సంస్థకు నూతన పాలకవర్గం

- **డివిజన్ సభ్యుల ప్రమాణ స్వీకారం – మేయర్, డిప్యూటీ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక**




**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 16 (డిడి9 వార్త):**
నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొత్తం 60 మంది సభ్యులకు గానూ సమావేశానికి హాజరైన 49 మంది వార్డు సభ్యులతో, ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10వ వార్డు సభ్యుడు అడ్డాల గట్టయ్య, 40వ డివిజన్ కార్పొరేటర్ కజంపురం జయప్రద మినహా మరో 11 మంది సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. తెలుగు అక్షర మాల క్రమంలో మొదటగా 10వ డివిజన్ కార్పొరేటర్ అడ్డాల గట్టయ్య ప్రమాణం చేయగా, చివరగా 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప ప్రమాణ స్వీకారం చేశారు.

**మేయర్‌గా మహంకాళి స్వామి ఎన్నిక**
ప్రమాణ స్వీకారం అనంతరం మేయర్ ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, 46వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి పేరును 9వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగంధర్ ప్రతిపాదించగా, 38వ డివిజన్ కార్పొరేటర్ నెలికంటి రాము బలపరిచారు. మరో ప్రతిపాదన లేకపోవడంతో మేయర్‌గా మహంకాళి స్వామి ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు.

**డిప్యూటీ మేయర్‌గా పాతపెల్లి ఎల్లయ్య**
అనంతరం డిప్యూటీ మేయర్ ఎన్నిక జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, 57వ డివిజన్ కార్పొరేటర్ పాతపెల్లి ఎల్లయ్య పేరును 30వ డివిజన్ కార్పొరేటర్ ఇసంపల్లి అంజయ్య ప్రతిపాదించగా, 31వ డివిజన్ కార్పొరేటర్ షాహెదా బలపరిచారు. ఇతర ప్రతిపాదనలు లేకపోవడంతో పాతపెల్లి ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ప్రజా సంక్షేమమే పరమావధి : ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**
ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు, నగర పాలక సంస్థ ఎక్స్అఫిషియో సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నూతన పాలకవర్గం పనిచేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కార్పొరేటర్లు దృష్టి సారించాలని అన్నారు. పార్టీలకతీతంగా ఐక్యతతో అన్ని డివిజన్లను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు పూర్తి సహకారంతో రామగుండాన్ని స్మార్ట్ జిల్లాగా తీర్చిదిద్దే దిశగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు.

**రామగుండం అభివృద్ధికి కట్టుబడి ఉంటాం : మేయర్ మహంకాళి స్వామి**
మేయర్‌గా ప్రమాణ స్వీకారం అనంతరం మహంకాళి స్వామి మాట్లాడుతూ... గత 20 ఏళ్లుగా ప్రజాసేవలో కొనసాగుతూ మూడుసార్లు కార్పొరేటర్‌గా గెలిచిన అనుభవంతో రామగుండం అభివృద్ధికి అంకితంగా పనిచేస్తానని అన్నారు. నగరంలోని మురికివాడలు, రహదారులు, తాగునీరు, మురుగునీటి కాలువలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

**రాష్ట్రంలో అగ్రస్థానంలో రామగుండం : డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య**
డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ... నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవంతో మేయర్ మహంకాళి స్వామి, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండం నగరాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ, ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి, నగర పాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తొర్రూరులో ఉద్రిక్తత వాతావరణం

- **తొర్రూరులో మాజీ మంత్రి దయాకర్ రావు అతని పీఏపై దాడి**

**పాలకుర్తి ఫిబ్రవరి 16(డిడి 9 వార్త)**
పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో మున్సిపాలిటీ కౌన్సిలరల ప్రమాణ స్వీకారం చైర్మన్ ఎన్నికల ప్రక్రియ సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మరియు ఆయన పీఏ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడికి చేయడం జరిగింది కౌన్సిలరల ప్రమాణ స్వీకారం చైర్మన్ ఎన్నికల ప్రక్రియ సందర్భంగా ఇరువర్గాల కార్యకర్తలు మున్సిపాలిటీ కార్యాలయం వద్దకు చేరుకోవడంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని అది తోపులాటకు దారితీసింది సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు బలగాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని 144 సెక్షన్ విధించి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు ఈ ఘటనతో తొర్రూరులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.



# ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**భద్రాచలం, ఫిబ్రవరి 16 డిడి9 వార్త**
భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారు సోమవారం సందర్భంగా ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

## న్యాయవాది ఖదీర్ హత్యకు నిరసనగా

# భద్రాచలంలో కోర్టు విధుల బహిష్కరణ

- **న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి -- బార్ అసోసియేషన్ డిమాండ్**

**భద్రాచలం, ఫిబ్రవరి 16 డిడి9 వార్త**
అత్తాపూర్, చింతల్ మెట్‌లో న్యాయవాది మహమ్మద్ ఖదీర్‌పై జరిగిన అమానుష దాడి, హత్యను నిరసిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఖదీర్ మృతికి సంతాపం తెలుపుతూ సంతాప సభ నిర్వహించారు. అనంతరం కోర్టు ప్రాంగణం వద్ద న్యాయవాదులు అందరూ ఏకమై పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని నినదించారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ జనరల్ కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి మాట్లాడుతూ న్యాయం కోసం పోరాడే న్యాయవాది తన ఛాంబర్ లోనే హత్యకు గురికావడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని, ఖదీర్ హత్య యావత్ న్యాయవాద లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురావాలని, నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి



కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదుల వృత్తిగత భద్రతకు ప్రభుత్వం పూర పూర్తిగా గ్యారెంటీ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు న్యాయవాదులు కొలిచలం నవీన్‌కుమార్, రావి రామ్మోహన్, జయరాజు, పల్లపు మస్తాన్ బాబు, పడిసిరి శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు, అవులూరి సత్యనారాయణ, సాధన పల్లి సతీష్, సింగారం మల్లేష్, పి భాస్కరరావు, బండారు రమేష్‌బాబు, రవితేజ, అరవింద్ పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థిని వైద్యానికి 'సైబర్ క్రైమ్' సీఐ కె నరేశ్ భరోసా

**భద్రాచలం, ఫిబ్రవరి 16 (డిడి9 వార్త)**
చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న ఆ విద్యార్థిని కలలకు అనారోగ్యం శాపంగా మారింది. తండ్రిని కోల్పోయి, పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి అప్పుల బాధ తోడైంది. మెరుగైన వైద్యం చేయించే స్తోమత లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ నిరుపేద విద్యార్థిని కుటుంబానికి ఖమ్మం సైబర్ క్రైమ్ సీఐ కె. నరేష్ అండగా నిలిచి తన ఉదారతను చాటుకున్నారు.

**వివరాల్లోకి వెళ్తే...**
ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన బొల్లె మానస ప్రస్తుతం పీజీ చదువుతోంది. కొన్ని నెలల క్రితమే తండ్రి మరణించడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. అప్పటికే అనారోగ్యంతో ఉన్న మానసకు తల్లి అప్పులు చేసి భద్రాచలంలో వైద్యం చేయించింది. అయితే పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ (NIMS) ఆస్పత్రికి తరలించారు. గత మూడు నెలలుగా తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, బ్రెస్ట్ ఇన్ఫెక్షన్‌తో కనీసం నడవలేని స్థితిలో మానస పోరాడుతోంది.

**స్పందించిన సీఐ నరేష్:**
రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్న ఆ తల్లి, కూతురి వైద్యం కోసం పడుతున్న ఇబ్బందులు 'మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్' దృష్టికి వెళ్లాయి. ట్రస్ట్ సభ్యులు దాతల సాయం కోరుతున్న క్రమంలో, ఖమ్మం సైబర్ క్రైమ్ సీఐ కె. నరేష్ ఈ విషయం తెలుసుకున్నారు. తక్షణమే స్పందించిన ఆయన, మానస వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టకాలంలో ఆపన్నహస్తం అందించిన సీఐ నరేష్‌కు విద్యార్థిని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు.

**సహాయం చేయాలనుకునే వారు**
ఈ నిరుపేద విద్యార్థిని ప్రాణాలు కాపాడేందుకు దాతలు ముందుకు రావాలని ట్రస్ట్ ప్రతినిధులు కోరుతున్నారు. సహాయం చేయదలచిన వారు +91 9392128720 నంబర్‌ను సంప్రదించగలరు.







# 18న హైదరాబాద్‌లో పెన్షనర్ల మహాధర్నాను జయప్రదం చేయండి

- - పెండింగ్ డీఏలు, పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలి
- - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బందు వెంకటేశ్వరరావు పిలుపు

**భద్రాచలం, ఫిబ్రవరి 16 (డిడి9 వార్త)**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 18న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర స్థాయి ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బందు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం భద్రాచలంలో జరిగిన విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య వైఖరిని వీడాలని, ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న ఐదు డీఆర్ (DR)లు, పీఆర్సీ (PRC) మరియు ఫిట్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి తమ నిరసనను తెలపాలని కోరారు. న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు, కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొని ధర్నా ఏర్పాట్లపై చర్చించారు.

# భార్య మున్సిపల్ చైర్మన్.. భర్త వైస్ చైర్మన్

- .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పురపాలక సంఘం చైర్మన్. భార్య జూపల్లి శశికళ.... భర్త వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ఎన్నికవటం అరుదైన ఘట్టంగా నమోదయింది.

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 16(డి డి9 వార్త)**

అశ్వరావుపేటలో అరుదైన ఘట్టం. అశ్వరావుపేట పురపాలక సంఘం చైర్మన్ భార్య, వైస్ చైర్మన్ భర్త ఎన్నికవ్వటం అరుదైన ఘట్టంగా నమోదయింది మొత్తం 22 వార్డులలో 17 మంది కాంగ్రెస్ సభ్యులు, గెలుపొందడంతో మున్సిపల్ చైర్మన్ పీఠం సునాయాసంగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 13వ వార్డు నుంచి కాంగ్రెస్ నేత డైనమిక్ లీడర్ జూపల్లి రమేష్ బాబు, 6వ వార్డు నుంచి ఆయన సతీమణి జూపల్లి శశికళ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లుగా గెలుపొందారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారి కార్తీక్ సమక్షంలో జూపల్లి దంపతులు ఇద్దరు కౌన్సిలర్లుగా ప్రమాణస్వీకారం చేశారు.

అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో అశ్వరావుపేట మున్సిపల్ చైర్మన్గా జూపల్లి శశికళ వైస్ చైర్మన్గా జూపల్లి రమేష్ బాబు లు కాంగ్రెస్ పార్టీ నుంచి మెజార్టీ సంఖ్యాబలంతో ఎన్నికయ్యారు.





జూపల్లి దంపతులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి పుల్లారావు, బండారు శీను, దారా ప్రసాదు, పెన్మచ్చ సత్యనారాయణ రాజు (బాబు) వేల్పుల సత్యనారాయణ, మరియు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలియజేశారు.

అశ్వరావుపేటలో మొట్టమొదటి పురపాలక సంఘం ఏర్పడిన అశ్వరావుపేట మున్సిపాలిటీకి ఒకే ఇంటి నుండి మొట్టమొదటి చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు కులంకరించటం చర్చించమైనది. వీరి ఎన్నికతో కాంగ్రెస్ నేత గ్రూప్ రమేష్‌బాబు అనుచరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు సీనియర్ నాయకులు మహిళలు యువత మండలంలో గ్రామ గ్రామాల నుంచి వచ్చిన అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- ఐటీడీఏ ఉద్యోగులంతా సమయపాలన పాటించాలి: పీవో బి.రాహుల్

**భద్రాచలం, ఫిబ్రవరి 16 డిడి9 వార్త**

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని అన్ని విభాగాలలో పని చేస్తున్న యూనిట్ అధికారులు, సిబ్బంది సమయాపాలన పాటించి విదులు సక్రమంగా నిర్వహించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసే మిషన్ ను పీవో రాల్ పరిశీలించి హాజరు వేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు, సిబ్బంది కార్యాలయమునకు రాగానే ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని తెలిపాఉ. ప్రతి శాఖ అధికారితో పాటు వారి సిబ్బంది తప్పకుండా బయోమెట్రిక్ యాప్ లో పేర్లు నమోదు చేసుకోవాలని, బయోమెట్రిక్ ద్వారా హాజరు వేయని



అధికారులు మరియు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవోసున్నం రాంబాబు, ఏ పీ ఓ పవర్ వేణు, మేనేజర్ ఆదినారాయణ సిబ్బంది రాజేష్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ అమ్మ క్యాంటీన్ లో అన్న ప్రసాద వితరణ

**జనగామ ఫిబ్రవరి16(డిడి9) వార్త**

జనగామఈరోజు కీర్తిశేషులు పల్లా రామ్మోహన్ గారిని స్మరించుకుంటూ మానవతా దృక్పథం తో వారి కుటుంబ సభ్యులు పళ్ళ నాగరాజు గారు జనగామ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి మహా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది *ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ , పల్లా రామ్మోహన్ గారిని స్మరించుకుంటూ అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసినందుకు కుటుంబ సభ్యులు పల్లా నాగరాజు గారికి అమ్మ పౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు పల్లా రామ్మోహన్ గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు

*ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్ ,, గోపాల్ దాస్ సురేష్ ఫాతిమా గుగులోతు ప్రభాకర్ బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్, కొయ్యడ విశ్వ, , , తదితరులు పాల్గొన్నారు

# పోస్టల్ భీమాతో కుటుంబాలకు ఆర్థిక చేకూర్పు ఉంటుంది

- భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు

**భద్రాచలం, ఫిబ్రవరి 16 డిడి9 వార్త**

పోస్టల్ జీవిత భీమా అనేది భావితరానికి మరియు మన కుటుంబానికి తప్పకుండా అవసరం పడుతుందని డబ్బుని ఆధా చేసుకోవాలంటే అవసరానికి ఉపయోగపడే పోస్టల్ భీమాలో తప్పనిసరిగా ప్రతి ఉద్యోగి పాలసీ తీసుకొని తమ కుటుంబాలకు ఆర్థికచేకూర్పు అందించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, భారత పోస్ట్ డిపార్ట్మెంట్ జీవిత బీమా పాలసీ చేయించడం వలన ఉద్యోగులకు భవిష్యత్తులో కలిగే లాభాల గురించి ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అనవసరమైన ఖర్చులు చేయకుండా కుటుంబ




భవిష్యత్తు కోసం మరియు ఆడపిల్లల పెళ్లిళ్లు, చదువుల కొరకు ఇప్పటినుండే తన తాహత్తును బట్టి పోస్టల్ డిపార్ట్మెంట్లో బీమా పాలసీ తీసుకుంటే వారు యుక్త వయసుకు వచ్చేసరికి అన్ని విధాల ఆ డబ్బు అవసరానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ శాఖ పర్యవేక్షకుడు వీరభద్ర స్వామి మాట్లాడుతూ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ భారత పోస్ట్ డిపార్ట్మెంట్ యొక్క అత్యంత ప్రతిష్టాత్మక సేవ అని, ఇది కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు, డిప్లొమా దారుల కోసం రూపొందించబడిందన్నారు. ఈ ఇన్సూరెన్స్ మార్కెట్లో తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ రేటును అందించడం వల్ల పాలసీ దారులకు అత్యంత ప్రయోజనకరంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ భారత ప్రభుత్వ సేవ కావడం వలన అత్యంత సురక్షితమైనది, విశ్వాసనీయమైనదని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ పొందవచ్చని, 100 రూపాయల నుంచి మొదలుకొని ఎన్ని వేలైనా ఈ పాలసీలో సభ్యులుగా చేరవచ్చని, ఐదు సంవత్సరాలు తర్వాత ప్రీమియంతో పాటు అత్యధిక బోనస్ రూపంలో పాలసీ డబ్బులు తీసుకోవచ్చని, పాలసీ పొందిన వ్యక్తి ప్రమాదానికి గురి అయితే దానికి సంబంధించిన ప్రమాద బీమా పథకం ద్వారా నగదు పొందవచ్చని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని సెంట్రల్ మరియు స్టేట్ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వివిధ శాఖలలో పనిచేయుచున్న ఉద్యోగులు, కార్పొరేషన్లు, ప్రసిద్ధ సంస్థలలో పనిచేయుచున్న అధికారులు ఉద్యోగులు సిబ్బంది ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ పాలసీ చేసుకొని పోస్టల్ శాఖకు సహకారం అందించాలని ఆయన అన్నారు. అనంతరం పోస్టల్ శాఖ ద్వారా అమలవుతున్న 28 రకాల పాలసీల గురించి సంబంధిత పోస్టల్ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిపాలన అధికారి రాంబాబు, పోస్టల్ శాఖ సహాయ పర్యవేక్షకుడు సూర్యప్రకాష్‌రావు, పోస్ట్మాస్టర్ రామ్మోహన్, శరత్ చంద్ర, పోస్టల్ డెవలప్మెంట్ పాల్గొన్నారు.

# విధి వంచించిన వేళ.. సాయం కోసం ఎదురుచూపు!

- **అగ్నిప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన యువకుడు**
- **తల్లికి అనారోగ్యం.. ప్లాస్టిక్ సర్జరీకి లేని ఆర్థిక స్తోమత**
- **- దాతలు ఆదుకోవాలని చేతులెత్తి మొక్కుతున్న 'అశోక్' కుటుంబం**

**అశ్వాపురం,ఫిబ్రవరి 16 డిడి9 వార్త**

ఆ ఇంట కష్టాల కడలి ఉప్పొంగుతోంది. ఒకవైపు కన్న కొడుకు కళ్లముందే వికలాంగుడిగా మారుతుంటే, మరోవైపు ప్రాణాల నిలుపుకోవడానికి తల్లి పడుతున్న పోరాటం ఆ కుటుంబాన్ని చిదిమేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామ పంచాయతీ పరిధిలో నివసించే ఉడుగుల అశోక్ పరిస్థితి నేడు అత్యంత దయనీయంగా మారింది.

**ప్రమాదం రూపంలో వచ్చిన శాపం**

రెండేళ్ల క్రితం జరిగిన ఒక ఘోర అగ్ని ప్రమాదంలో అశోక్ రెండు కాళ్లు పూర్తిగా కాలిపోయాయి. అప్పటి నుంచి నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉంది. కాళ్లకు ప్లాస్టిక్ సర్జరీ నిర్వహిస్తేనే తిరిగి కోలుకునే అవకాశం ఉందని వైద్యులు స్పష్టం చేశారు. అయితే, ఆ సర్జరీకి అయ్యే భారీ ఖర్చును భరించే స్తోమత ఆ నిరుపేద కుటుంబానికి లేదు.

**తల్లికి కూడా అందని వైద్యం**

అశోక్ కష్టాలు చాలవన్నట్లు, అతని తల్లి కూడా తీవ్ర అనారోగ్యం బారిన పడ్డారు. గుండె మరియు లివర్ సంబంధిత వ్యాధులతో ఆమె ప్రస్తుతం ఆసుపత్రిలో మంచంపై పోరాటం చేస్తున్నారు. ఇంట్లో సంపాదించే వ్యక్తి లేకపోవడం, చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితుల్లో ఉన్న కాస్త ఆస్తులను వైద్యానికే ఖర్చు చేయడంతో ఆ కుటుంబం ఇప్పుడు రోడ్డున పడే స్థితికి చేరుకుంది.

**దాతలు ఆదుకోండి..**

ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంటే తను తిరిగి నడవగలనని, తన కుటుంబాన్ని కాపాడుకోగలనని అశోక్ కన్నీటి పర్యంతమవుతున్నాడు.





దాతలు ఎవరైనా ఉదార హృదయంతో స్పందించి, తమకు ఆర్థిక సాయం అందించి ప్రాణాలు కాపాడాలని చేతులెత్తి వేడుకుంటున్నాడు. సాయం చేయదలచిన వారు 9573541506 నంబరును సంప్రదించవచ్చు.

# భూమాతతో రైతులకు ఒరిగిందేమీ లేదు

- **సిపిఎం నేత తుమ్మల వెంకటరెడ్డి విమర్శ**

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 16( డిడి 9 వార్త)**

భూమాత పథకం ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో గుండు రామస్వామి అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన భూమాత కార్యక్రమం పూర్తిగా నిరుపయోగంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9 లక్షల మంది రైతులు పట్టా సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటికీ రైతులకు న్యాయం జరగలేదని అన్నారు. గత ప్రభుత్వ ధరణి పోర్టల్ రైతులకు న్యాయం చేయలేకపోయిందని, అదే పరిస్థితి ఇప్పుడు భూమాత పథకంతో కొనసాగుతోందని విమర్శించారు.ఎన్నికల సమయంలో రైతులందరికీ న్యాయం చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, రెండు సంవత్సరాలు పూర్తయ్యినా ఒక్క రైతుకీ స్పష్టమైన లాభం అందించలేదని ఆయన ఆరోపించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన వెంకటాపూర్ మండలంలో కూడా రైతులకు ప్రయోజనం కలగలేదని చెప్పారు.

పహానిలో పట్టేదారు కాలంలో యజమాని అంగీకారం ఉంటేనే పట్టా ఇస్తామనే నిబంధన రైతులను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ నిబంధన వల్ల రైతులకు పాసుబుక్కు అందలేదని తెలిపారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ, రైతులకు తీరని నష్టం కలిగిస్తున్నదని అన్నారు. రెవెన్యూ రికార్డుల్లో అనుభవదారి కాలం నమోదు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని, రైతాంగాన్ని దగా చేస్తోందని విమర్శించారు. వెంటనే భూమాత ద్వారా రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మంత్రి సీతక్క జోక్యం చేసుకుని ఏజెన్సీ ప్రాంత రైతులకు న్యాయం చేయాలని కోరారు.



లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, పొదిలి చిట్టిబాబు, తీగల ఆగిరెడ్డి, కాప కోటేశ్వరరావు, కన్నోజు సదానందం, మోటం సాంబయ్య, ఖ్యాతం సూర్యనారాయణ, యానాల ధర్మారెడ్డి, సప్పిడి ఆదిరెడ్డి, కడారి నాగరాజు, గుండు లెనిన్, వంక నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధిలో

# భాగస్వాములు కావాలి ఎంపీడీఓ ముత్యాల రావు

- **అశ్వాపురంలో వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ ప్రారంభం**
- **తొలి విడతలో 12 పంచాయతీల ప్రతినిధులకు అవగాహన**




**అశ్వాపురం, ఫిబ్రవరి 16 డిడి9 వార్త**

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018పై అవగాహన కల్పించేందుకు అశ్వాపురం మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు రెండు విడుతలుగా ఐదు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ శ్రీ జి. ముత్యాలరావు ప్రారంభించారు.

మొదటి విడత శిక్షణ ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు కొనసాగనుండగా, 12 గ్రామపంచాయతీల వార్డు సభ్యులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ముత్యాలరావు మాట్లాడుతూ, శిక్షణలో పొందిన జ్ఞానాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వార్డు సభ్యులకు సూచించారు. గ్రామపంచాయతీ పరిపాలనలో చట్టపరమైన బాధ్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా భాగస్వామ్యం వంటి అంశాలపై నిపుణులు మార్గనిర్దేశనం చేయనున్నట్లు తెలిపారు.

మిగిలిన 12 గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు రెండవ విడత శిక్షణ ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

కార్యక్రమంలో యూడీసీ శ్రీమతి డి. పద్మావతి, అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం, టీఓటీలు, వివిధ గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదర్శ మున్సిపాలిటీగా అశ్వారావు పేట ను తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలి ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 16 (డిడి 9 వార్త)**

గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారి అధ్యక్షతన అశ్వారావు పేట నూతన మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి శశికళ గారు, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి రమేష్‌బాబు గారు మరియు మిగిలిన 15 మంది కౌన్సిలర్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మున్సిపాలిటీ భవనం నందు ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్‌లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని రాజకీయ భేదాభిప్రాయాలు పక్కన పెట్టి ప్రజా సమస్యల పరిష్కారంలో ఏకమై పని చేయాలని ఆయన సూచించారు స్వార్ధ ప్రయోజనాలు కాకుండా ప్రజాహితాన్ని ముందుంచుకుని పారదర్శకంగా నిబద్ధతతో సేవ చేయాలని నూతన ప్రజాప్రతినిధులకు హితవు పలికారు అశ్వారావుపేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి పరిశుభ్రత తాగునీరు వీధిదీపాలు డ్రైనేజీ వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గా ఎన్నికైన అభ్యర్థులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు 27 పంచాయితీ సర్పంచులు ఉప సర్పంచులు, కార్యకర్తలు, యువత మొదలైన వారు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ పంపిణీ

**చర్ల, ఫిబ్రవరి 16 (డిడి 9 వార్త)**

చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామంలో సోమవారం సీఆర్పీఎఫ్ ఎఫ్ 81 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఆర్పీఎఫ్ ఇ 81 బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ హిమాన్స్ ప్రసాద్, పూసుగుప్ప గ్రామ సర్పంచ్ కాక సావిత్రి పాల్గొన్నారు. సెకండ్ ఇన్ కమాండెంట్ హిమాన్స్ ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూసుగుప్ప గ్రామంలోని నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ ఉచిత శిక్షణతో పాటు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సీఆర్పీఎఫ్ ఎఫ్ 81 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిరు పేద ప్రజలకు అండగా ఉండేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా కేంద్ర హోం శాఖ ఆదేశాల ప్రకారం సీఆర్పీఎఫ్ ఎఫ్ 81 బెటాలియన్ ఈ సివిక్ యాక్షన్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని దానిలో భాగంగా గత గురువారం ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా, ఊసూరు మండలంలోని భీమారం గ్రామంలో నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అదేవిధంగా సోమవారం 34 మంది నిరుపేద మహిళలను గుర్తించి వారికి కుట్టు మిషన్ శిక్షణ అందించి వారి జీవనోపాధికి ఆసరాగా ఉండేలా కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించామన్నారు. ఈవిధంగా ఆదివాసీ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సీఆర్పీఎఫ్ ఎఫ్ 81 బెటాలియన్ సివిక్ యాక్షన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి అభివృద్ధికి ప్రోత్సాహకరంగా ఉండేందుకు దోహదపడతామని తెలిపారు.





# ఘనంగా జరిగిన తేళ్ల వసంతయ్యా స్మారక (టి వి ఎం) ఉన్నత పాఠశాల వార్షికోత్సవం.

**మణుగూరు. ఫిబ్రవరి 16 (డి డి 9వార్త)**

మధిర తేళ్ల వసంతయ్యా స్మారక ఉన్నత పాఠశాల, 48వ వార్షికోత్సవం శ్రీ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ గారి అధ్యక్షతన జరిగినది.అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం వారు, "పద్మశ్రీ "అవార్డు ప్రకటించబడిన పూర్వ విద్యార్థి, శ్రీ గడ్డమణుగు చంద్రమౌళి గారిని, ప్రఖ్యాత చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీ అర్వపల్లి శ్రీనివాస్ రావుని,ప్రముఖ వెటరన్ క్రీడాకారుడు శ్రీ దీవి సీతారామమూర్తి ని ఘనంగా సత్కరించారు. తనకు జరిగిన సన్మానానికి చంద్రమౌళి గారు స్పందిస్తూ, ఆకాష్ క్షిపణి తయారీలో తాను పడిన శ్రమను వివరించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం తర్వాత ఆకాష్ క్షిపణి యొక్క ప్రత్యేకతను గుర్తించి తనకు పద్మశ్రీ ప్రకటించిన ప్రభుత్వం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగిఉండాలని, దేశం కోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు.అనంతరం పూర్వ విద్యార్థి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూట మూడు మంది పూర్ అండ్ మెరిట్ విద్యార్థులకు 1,03,164/ రూపాయల నగదు మరియు మూడు రజిత పతకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ చంద్రమౌళి గారి చిన్ననాటి స్నేహితులు శ్రీ కె.గంగరాజు, శ్రీ చిర్రా. రాధాకృష్ణ హాజరై చంద్రమౌళి గారిని ఘనంగా సన్మానించడం జరిగింది.

# జనగామ మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో నిషేధాజ్ఞలు

**జనగామ ఫిబ్రవరి16(డిడి9) వార్త**

జనగామమున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక నేపథ్యంలో జనగామ మున్సిపల్ కార్యాలయ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు CP సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మున్సిపల్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు ప్రకటించారు. రేపు ఉదయం 6 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 6 గంటల వరకు ఇవి అమలులో ఉంటాయని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నేరమని హెచ్చరించారు.

# గొందిగూడెం అభివృద్ధికి గ్రామసభలో గ్రీన్ సిగ్నల్

- **సంక్షేమ పథకాలు, మౌలిక వసతులపై ప్రజాప్రతినిధుల చర్చ**
- **సమస్యల పరిష్కారానికి సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి హామీ**



**గొందిగూడెం, ఫిబ్రవరి 16 డిడి9 వార్త**

మండల పరిధిలోని గొందిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ శ్రీమతి తాటి వెంకటలక్ష్మి గారి అధ్యక్షతన గ్రామసభ సోమవారం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగిన ఈ సమావేశానికి పంచాయతీ సభ్యులు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

**అభివృద్ధి ప్రణాళికలపై సుదీర్ఘ చర్చ:**

ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా మెరుగుపరచడం, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

**ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్లపై అవగాహన:**

ఉపాధి హామీ పథకం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పని కోసం డిమాండ్ సమర్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, భవిష్యత్ ప్రణాళికలపై ప్రజలకు స్పష్టతనిచ్చారు.

**ఆరోగ్యం మరియు పోస్టల్ ఇన్సూరెన్స్‌పై ప్రత్యేక శ్రద్ధ:**

గ్రామసభలో ఆరోగ్య శాఖ అధికారులను భాగస్వామ్యం చేసి, ప్రజల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్తలు హాజరై గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు అందించే పోషకాహారం గురించి వివరించారు. ఇదే క్రమంలో భారత తపాలా శాఖ (పోస్టల్) ఇన్సూరెన్స్ పాలసీల వల్ల కలిగే ప్రయోజనాలను, ఇన్సూరెన్స్ యొక్క ఆవశ్యకతను గ్రామస్తులకు పూసగుచ్చినట్లు వివరించారు.

**సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి:**

ముగింపులో సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి,అభివృద్ధి పనులను పారదర్శకంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఊరి పురోగతికి ప్రజలందరూ ఐక్యంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పసిడి కాంతులతో పంగిడి మల్లన్న పెద్ద పట్నం

**తరిగొప్పుల, ఫిబ్రవరి 16 (డిడి9) వార్త**



బంగారం అయ్యే పంగిడి మల్లన్న పెద్ద పట్నం కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. గురువారం తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామ శివారులో గల పంగిడి మల్లన్న వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా మహాశివరాత్రి ని పురస్కరించుకుని తెల్లవారుజామున స్వామి వారి పెద్ద పట్నం కార్యక్రమాన్ని బెల్లం పరమేశ్వర్, బెల్లం నరసయ్య కళాబృందం సుమారు మూడు గంటలకు పైగా పంచవర్ణాలతో పెద్దపట్నాన్ని వేశారు. రాత్రంతా శివనామస్మరణలతో జాగారం చేసిన భక్తులు పెద్దపట్నాన్ని తొక్కేందుకు ఉత్సాహం కనబరిచారు. ముందుగా ఆలయ పూజారులు, యాదవ సంఘం సభ్యులు ఉత్సవ విగ్రహాలను తీసుకొని పట్నం దాటారు. అనంతరం భక్తులను అనుమతించడంతో శివసత్తులు కేకలతో పట్నం పైకి ఒక్కసారిగా దూసుకెళ్లి ఆటపాటలతో ఆనందం పొందారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యాదవ సంఘం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మామిడాల మల్లేష్ మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మేకల రాజు, కాసాని గాలయ్య, బుట్టి శ్రీశైలం, బుట్టి గట్టయ్య, కుంభం రమేష్, పెండ్లి సంపత్, కటము నరేష్,అపరాప రమేష్,గాలి బిక్షపతి, నరాల కుమార్ గాలి పోశయ్య, అపరాప కనకయ్య,రాజు, మానుక కనకరాజు నరేంగెల చంద్రం, కాటం మల్లేష్, సారయ్య నరాల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బయటి కమ్మరులు___ బతుకు కష్టాలు___!!

- **మహారాష్ట్ర నుంచి ములుగు ఏజెన్సీకి వలస**
- **బస్టాండ్‌ల్లోనే కొలిమి పెట్టుకుని జీవనం**
- **రెక్కాడితేనే డొక్క నిండే బతుకులు**
- **పిల్లా–పాప, మహిళ–మగ తేడా లేకుండా కష్టపాటు**
- **గొడ్డళ్లు, కత్తులు, కొడవళ్లు తయారు చేస్తున్న వలస కమ్మరులు**
- **ఎండ, వాన, చలి మధ్యనే పని**
- **రాత్రిళ్లు బస్టాండ్‌ల్లోనే నిద్ర**

**ఏటూర్ నాగారం క్రైమ్,ఫిబ్రవరి 16,(డిడి9 వార్త):**

రెక్కాడితేనే డొక్క నిండుతుంది" అనే సామెతను జీవితం ద్వారా నిరూపిస్తున్న వారే ఈ బయటి కమ్మరులు. మహారాష్ట్ర నుంచి బతుకు దెరువు కోసం ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చి జీవనం సాగిస్తున్న వారి పరిస్థితి వర్ణనాతీతం.

ఏ ఊరికి వెళ్లినా బస్టాండ్ నే ఆశ్రయంగా చేసుకుంటున్నారు. అక్కడే కొలిమి పెట్టుకుని గొడ్డళ్లు, కత్తులు, కత్తిపీటలు, కొడవళ్లు, గడ్డపలుగులు, ఇనుపరాడ్లు వంటి నిత్యవసర పనిముట్లను తయారు చేస్తున్నారు. చిన్నపిల్లలు, మహిళలు, ముసలి వారు అన్న తేడా లేకుండా అందరూ కలిసి కొలిమి దగ్గర కష్టపడుతున్నారు. ఎర్రగా కాచిన ఇనుమును సుత్తితో గన్నుతొ కొట్టి పలుచగా చేసి పనికొచ్చే సాధనాలుగా మార్చుతున్నారు.

తాడ్వాయి, కాటాపురం, గోవిందరావుపేట, చిన్నబోయినపెల్లి, పస్రా వంటి





గ్రామాలు ఏవి అయినా, ఈ బయటి కమ్మరులు తమ జీవన యాత్రను ఆపడం లేదు. బస్టాండ్‌లో బసలు దిగిన ప్రయాణికులే వీరి వస్తువుల కొనుగోలు దారులు. వస్తువులు తయారయ్యే సరికి చూసినవారు బేరసారాలు చేసి కొంటున్నారు. కానీ వారి జీవితం మాత్రం చలి, ఎండ, వానలతో పోరాటమే. ఎటువంటి రక్షణ లేకుండా బస్టాండ్‌లలోనే రాత్రిళ్లు కునుకు తీస్తున్నారు. పిల్లల భవిష్యత్తు, ఆరోగ్య సమస్యలు, స్థిర నివాసం లేని జీవనం - ఇవన్నీ వారి రోజువారీ కష్టాలే.

“ఎంత కష్టమైనా బతుకుబండిని లాగుతున్నాం. దేవుడే దయచూపాలి” అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రం, కేంద్రం నుంచి ఎటువంటి ప్రత్యేక సహాయం అందలేదని చెబుతున్నారు. ములుగు జిల్లా ఏజెన్సీ మండలాలకు ముఖ్యంగా ఎండాకాలం, చలికాలంలోనే ఎక్కువగా వస్తూ తమ వృత్తిని కొనసాగిస్తున్నారు. జీవన పోరాటం కొనసాగుతూనే ఉంది___ రెక్కాడితేనే డొక్క నిండే ఈ కమ్మరుల బతుకులు ఇంకా మారాల్సి ఉంది.